GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : మంగళవారం - అక్టోబర్ 17-2023 పేజీలు : 3

మధుయాష్కీ ఇంట్లో కాంగ్రెస్ మాజీ ఎంపీల భేటీ

టీ మీడియా, అక్టోబర్ 16,హైదరాబాద్:

తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీలు సమావేశమయ్యారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తొలి జాబితాలో తమ పేర్లు లేకపోవడంపై పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ ఇంట్లో మాజీ ఎంపీలు సురేశ్ షెట్కార్, బలరాం నాయక్, రాజయ్య భేటీ అయ్యారు. ఉద్యమం సమయంలో పని చేసిన తమకు తొలి జాబితాలో టికెట్ కేటాయించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.టికెట్ల కేటాయింపు విషయంలో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఇవాళ సమావేశమైన మాజీ ఎంపీలు ఎల్బీనగర్ టికెట్‌ను మధుయాష్కీ ఆశిస్తుండగా.. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్, మహబూబాబాద్ నుంచి బలరాం నాయక్ టికెట్ ఆశిస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా వైన్స్ షాపులు క్లోజ్

ఎన్నికల కోడ్ ఇబ్బంది

- ఇప్పటి వరకు 56 వైన్ షాపులు సీజ్
- ఎన్నికల ప్రధాన అధికారి దృష్టికి గోడు

టీ మీడియా, అక్టోబర్ 16, హైదరాబాద్:

ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్టు.. ఎన్నికల వేళ అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ వాళ్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. కోట్లు పెట్టి వ్యాపారం చేసి రోజంతా కష్టపడినా.. ఫలితం లేకుండా పోతుందని వాపోతున్నారు. ఏకంగా తెలంగాణ ఎన్నికల అధికారులను కలిసి గోడు వెళ్ళబోసుకుంటున్నారు వ్యాపారులు. ఇంతకీ ఆ వ్యాపారులకు వచ్చిన ఇబ్బంది ఏమిటి? అసలు ఆ వ్యాపారులు ఎవరు? తెలియాలంటే స్టోరీ చదవాల్సిందే!తెలంగాణ వ్యాప్తంగా ఎన్నికల నగారా మోగింది. అప్పటి నుండి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఎక్కడికక్కడ కట్టుదిట్టంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అడగడున చెక్ పోస్టులు ఏర్పాటు చేసి.. అక్రమ మద్యం, డబ్బు తరలింపులపై నిఘా పెట్టారు. అక్రమ తరలింపులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నం చేస్తుంది ఎన్నికల సంఘం. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుండి ప్రత్యేక

టీంలను ఏర్పాటు చేసి పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా డబ్బు కానీ.. మద్యం కానీ సరఫరా చేయకుండా ఉండేందుకు ఈ చెక్‌పోస్టుల్లో.. లెక్క పత్రం లేని డబ్బు మద్యంను పోలీసు అధికారులు పట్టుకొని సీజ్ చేస్తున్నారు.అయితే ఇక్కడే అసలు సమస్య ఎదురవుతోంది. పోలీస్ చెకింగ్‌లు, తనిఖీలకు భయపడి జనం మద్యం షాపుల ముఖం చూడటం లేదు. పైగా అక్రమంగా తరలిస్తున్న మద్యం దుకాణాల్లో సోదాలు నిర్వహిస్తూ దుకాణాలనే సీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర వ్యాప్తం 50కి పైగా వైన్స్ షాపులు మూతపడ్డాయి. దీంతో వ్యాపారులంతా తమ గోడు వెళ్ళబోసుకునేందుకు ఎన్నికల సంఘం అధికారులను కలిశారు. అక్రమంగా తరలించే వారిని పట్టుకోవాలని.. సక్రమంగా కోట్లు పెట్టుబడి పెట్టి వ్యాపారం చేసే వారిని ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని తెలంగాణ రాష్ట్రంలోని వైన్స్ షాప్ యజమానులు ప్రశ్నిస్తున్నారు.

వైన్స్ షాప్ యజమానులు ఎన్నికల కోడ్ అమలవుతున్నప్పటి నుండి తమకు జరుగుతున్న ఇబ్బందుల గురించి ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజు దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన అక్టోబర్ 12వ తేదీ నుండి ఇప్పటి వరకు 56 వైన్ షాపులు సీజ్ చేశారని వివరించారు. కోట్ల రూపాయల పెట్టి వ్యాపారం చేసే వాళ్లను పోలీసులు దొంగల్లాగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాప్తిలో వచ్చి షాపుల యజమానులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సీఈఓకి పిర్యాదు చేశారు.వ్యాపారానికి సంబంధించిన సొమ్మును రాత్రి ఇంటికి తీసుకెళ్తున్న సమయంలో అక్రమంగా డబ్బు తరలిస్తున్నారంటూ వేధిస్తున్నారని, వ్యాపారం చేసిన డబ్బులు సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నౌకరి నామా, షాప్ లైసెన్స్ చూపించిన వదలకుండా పోలీసులు రూఢిగా ప్రవర్తిస్తున్నారని అని సీఈఓ ముందు బాధను చెప్పుకున్నారు. ఇలాగే ఇబ్బందలకు గురిచేస్తే రాష్ట్ర వ్యాప్తంగా వైన్స్ షాపులను క్లోజ్ చేస్తామని హెచ్చరించారు వైన్ షాపుల యజమానులు.

తెలంగాణ కోసం బీజేపీ కూడా పోరాడింది

- కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



టీ మీడియా, అక్టోబర్ 16, జమ్మికుంట :

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఒక్కరే ఉద్యమించలేదని, యావత్ తెలంగాణ సమాజం, బీజేపీ కూడా పోరాటం చేసిందని కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. సోమవారం జమ్మికుంటలో నిర్వహించిన బీజేపీ జనగర్జన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాణి రుద్రమదేవి, కుమురం భీమ్ వంటి ఎంతోమంది వీరులను కన్న గడ్డ తెలంగాణ అన్నారు. 1984లో బీజేపీ రెండు ఎంపీ స్థానాలతో తన ప్రస్థానాన్ని ప్రారంభించిందని, ఆ సమయంలో గెలిచిన రెండింట ఒకటి తెలంగాణ నుంచి జంగారెడ్డి గెలిచారన్నారు.

మిగతా 2 లో..

ఐటీ హబ్‌గా విశాఖ

- త్వరలో విశాఖకు మకాం
- ఫార్మా యూనిట్ ప్రారంభం లో సీఎం జగన్

టీ మీడియా, అక్టోబర్ 16,విశాఖపట్నం

విశాఖ ఐటీ హబ్‌గా మారబోతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అన్నారు. పరవాడ సెజ్‌లో ఫార్మా యూనిట్‌ను సీఎం జగన్ ప్రారంభించారు. అలాగే బీచ్ క్లీనింగ్ సమకూర్చిన యంత్రాలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సోమవారం తన విశాఖ

మిగతా 2 లో..

బిగ్ బాస్ మదిలో ఏముంది..?

- బీఫామ్ అందని ఆ 18 మందికి టెన్షన్

టీ మీడియా, అక్టోబర్ 16, హైదరాబాద్:

కలర్‌ఫుల్ హామీలతో ,ఖతర్నాక్ మేనిఫెస్టోను జనంలో పెట్టి.. దూసుకుపోతోంది కారు పార్టీ. హుస్నాబాద్‌లో ఫస్ట్ కిక్ కొట్టి గేరు మార్చి.. మరుసటి రోజే ప్రచారాన్ని జోరెత్తించారు సీఎం కేసీఆర్. రెండు బహిరంగసభల్లో ప్రసంగించి క్యాడర్‌కి ఊపునిచ్చారు. కానీ%్శ% కొందరు లీడర్లలో మాత్రం ఆ జోష్ మచ్చుకైనా కనిపించడం లేదట. బీఫామ్స్ టెన్షన్ పట్టుకుని%్శ% రేపటి గురించి ఆందోళన పడుతున్నారు బీఆర్ఎస్‌లో 18 మంది నేతలు. సింగిల్ స్ట్రోక్‌తో, సింగిల్ లిస్టుతో అన్ని నియోజకవర్గాలకు అభ్యర్థుల్ని ఫైనల్ చేశారన్న మాటే గాని.. పార్టీలో జాబితాల టెన్షన్ మాత్రం తప్పలేదట.మొదట్లో బీఫామ్స్ అందరికీ ఒకేసారి ఇస్తారనుకున్నారు. కానీ%్శ% 51 మందికే బీఫామ్స్ రెడీ అయ్యాయంటూ ఆదివారం తెలంగాణా భవన్‌లో ఆ 51 మందికి మాత్రమే తన చేతుల మీదుగా అందజేశారు కేసీఆర్. బోనస్‌గా ప్రచార ఖర్చు కోసం 40 లక్షల చెక్కు కూడా ఇచ్చారు. ఆదివారం రాత్రే మరో 18 మందికి%్శ% సోమవారం ఉదయం మరో 28 మందికి బీఫామ్స్ అందాయి.

అంటే%్శ% మొత్తం 97 మందికి మాత్రమే పార్టీ నుంచి అనుమతి పత్రాలు వచ్చినట్టు. మొత్తం 119 నియోజకవర్గాల్లో నర్సాపూర్, గోషామహల్, నాంపల్లి, మల్కాజ్‌గిరి.. ఈ నాలుగు సెగ్మెంట్లలో అధికారికంగానే అభ్యర్థులు ఖరారు కాలేదు. మిగతా 115 మందిలో 97 మంది బీఫామ్స్ అందుకున్నారు.. మిగతా 18 మందిలో పరేషాన్ మొదలైంది. మల్కాజ్‌గిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు టికెట్ కన్‌ఫమ్ చేసినా.. ఆయన రాజీనామా చేయడంతో.. ఆ నియోజకవర్గం మళ్లీ పెండింగ్‌లో పడింది. జనగామ నుంచి చివరి నిమిషంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి

మిగతా 2 లో..

మణిపూర్ భగ్గుమన్నా ఇజ్రాయెల్ వార్‌పైనే మోదీకి ఆసక్తి

రాహుల్ గాంధీ

టీ మీడియా, అక్టోబర్ 16, న్యూఢిల్లీ :

ఓవైపు మణిపూర్ మండుతుంటే ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం పట్ల అధిక ఆసక్తి కనబరుస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. మిజోరాం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ మాట్లాడుతూ మణిపూర్ హింసాకాండను విస్మరించి ఇజ్రాయెల్‌లో ఏం జరుగుతుందనే దానిపై ప్రధాని, భారత ప్రభుత్వం ఆసక్తి చూపుతుండటం తనకు విస్మయం కలిగిస్తోందని అన్నారు. ఈ ఏడాది జూన్‌లో తాను మణిపూర్ సందర్శించినప్పుడు

జాగ్రత్త.. పెద్ద ప్రమాదం పొంచి ఉంది

కాంగ్రెస్ వస్తే ఖతమే

- మళ్లీ మమ్మల్నే గెలిపించాలి
- సీఎం కేసీఆర్

టీ మీడియా, అక్టోబర్ 16, జనగామ/భువనగిరి:

కరువుతో ఉన్న భువనగిరిలో ఇవాళ అద్భుతమైన పంటలు పండిస్తున్నారు. ఈ జిల్లాకు యాదాద్రి భువనగిరి అని లక్ష్మీ నరసింహస్వామి పేరు పెట్టుకున్నాం. ప్రత్యేక జిల్లాగా ఏర్పాటైన జిల్లా అద్భుతంగా అభివృద్ధి జరిగిందన్నారు సీఎం కేసీఆర్. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ, భువనగిరి జిల్లా కేంద్రాల్లో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి

అద్భుతమైన అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్ళీ విఆర్ఓ, దళారులు వస్తారు.. జాగ్రత్త: కేసీఆర్

కరువుతో ఉన్న భువనగిరిలో ఇవాళ అద్భుతమైన పంటలు పండిస్తున్నారు. ఈ జిల్లాకు యాదాద్రి భువనగిరి అని లక్ష్మీ నరసింహస్వామి పేరు పెట్టుకున్నాం. ప్రత్యేక జిల్లాగా ఏర్పాటైన జిల్లా అద్భుతంగా అభివృద్ధి జరిగిందన్నారు సీఎం కేసీఆర్. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ, భువనగిరి జిల్లా కేంద్రాల్లో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో

మిగతా 2 లో..

కాంగ్రెస్ లో... అసంతృప్తుల సెగలు

మోసం చేశారంటూ శాపనార్థాలు

టీ మీడియా, అక్టోబర్ 16, హైదరాబాద్:

తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ కొందరికి షాక్ ఇస్తే.. మరికొందరిలో జోష్ నింపింది. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన 12 మంది అభ్యర్థులకు చోటు దక్కింది. కానీ.. నాగం జనార్ధన్ సహా ఆయన లాంటి కొందరు మాజీ మంత్రులు, పార్టీలో సీనియర్ నాయకులకు షాక్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఫలితంగా అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి పలు నియోజకవర్గాల్లో నిరసన ఎదురైంది. టికెట్ ఆశించి భంగపడిన కొందరు నేతలు పార్టీకి రాజీనామా చేసి, పీసీసీ అధ్యక్షుడిపై ఆరోపణలు చేయగా.. మరికొందరు గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు.మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విభేదాలు భగ్గుమన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థిగా తోటకూర వజ్రేష్ యాదవ్ పేరును ప్రకటించడంతో పార్టీ సీనియర్ నేత సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి వర్గీయులు ఆందోళన చేపట్టారు. ఇటు హైదరాబాద్ మల్లు రవి ప్రెస్‌మీట్‌ను మైనార్టీలు అడ్డుకున్నారు. సంబంధంలేని వారికి.. ఓల్డ్ సిటీ టికెట్లు కేటాయించారంటూ ముస్లిం నేతలు ఆందోళన చేపట్టారు.ఇక ఉప్పల్‌లో రాగిడి లక్ష్మారెడ్డి.. పార్టీకి రాజీనామా చేశారు. టీపీసీసీ చీఫ్ నియంతలా వ్యవహరిస్తున్నారని, సెల్యూట్ కొట్టేవారికి టికెట్లు ఇస్తున్నారన్నారు. 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తే మొండిచెయ్యి చూపించారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాను చేసిన తప్పేంటో ఉప్పల్ చౌరస్తాలో నిరూపిస్తారా అంటూ సవాల్ చేశారు రాగిడి

లక్ష్మారెడ్డి. మరోవైపు కొల్లాపూర్ టిక్కెట్‌ను కాంగ్రెస్ పార్టీ జూపల్లి కృష్ణారావుకు కేటాయించింది. దీంతో చింతలపల్లి జగదీశ్వర్ రావు ఆఫీస్‌లోని పార్టీ ఫ్లెక్సీలను అనుచరులు చించేశారు.కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా వెలువడగానే గాంధీభవన్‌లో నిరసనలు వెలువెత్తాయి. టిక్కెట్లు దొరకని నేతలు తమ అనుచరులతో గాంధీభవన్‌లో ఆందోళనలు చేపట్టారు. దీంతో గాంధీభవన్‌కు తాళం వేశారు పార్టీ నేతలు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి టిక్కెట్లు అమ్ముకుంటున్నారని గద్వాల్ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రేవంత్‌రెడ్డి వందలకోట్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు గద్వాల్ కాంగ్రెస్ నేత కురువ విజయ్‌కుమార్. మొత్తానికి ఇలా టికెట్లు ప్రకటించారో లేదో కాంగ్రెస్ పార్టీలో అలజడి మొదలైంది.

2024 తరువాత కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉండదు

తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్

టీ మీడియా, అక్టోబర్ 16, చెన్నై :

2024 ఎన్నికల తరువాత కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉండదని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తెలిపారు. చెన్నైలోని నందనం వైఎంసిఎ మైదానంలో డిఎంకె ఆధ్వర్యాన నిర్వహించిన మహిళా హక్కుల సదస్సులో స్టాలిన్ ప్రసంగించారు. 2024 ఎన్నికల తరువాత కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉండదని అన్నారు. ఇండియా ఫోరం కేవలం ఎన్నికల కూటమి కాదని, విధానపరమైన కూటమి అని తెలిపారు. వెనకబడిన తరగతుల మహిళలపై కేంద్ర ప్రభుత్వం రాజకీయ కుట్ర చేస్తోందని స్టాలిన్ విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును 'ఒక రహస్య ఉద్దేశంతో' మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఆరోపించారు. అన్ని మతాలు సమాన హక్కులు పొందాలని స్టాలిన్ స్పష్టం చేశారు. ఈ సదస్సులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, ప్రియాంకా గాంధీ తదితరులు పాల్గొన్నారు.

మరో 28 మందికి బీ ఫారాలు..

- అందజేసిన గులాబీ బాస్? కేసీఆర్?

టీ మీడియా, అక్టోబర్ 16, హైదరాబాద్:

బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ చేతుల మీదుగా సోమవారం మరికొంతమంది బీ ఫారాలు అందుకున్నారు. ఇవ్వాల 28 మందికి కేసీఆర్? బీ ఫారాలు ఇచ్చారు. కాగా ఇప్పటి వరకు మొత్తం బీ ఫారాలు అందుకున్న వారి సంఖ్య 97కు చేరింది.సంజయ్ కల్వకుంట్ల,డా. ఎన్ . సంజయ్ కుమార్,కొప్పుల ఈశ్వర్,కోరుకంటి చందర్, పుట్ట మధు ,చింత ప్రభాకర్,చామకూర మల్లారెడ్డి,కె పి వి వే కా న ం డ్ , వ మా ధ్ వ ర ం కృష్ణారావు,మంచికంటి కిషన్ రెడ్డి,సబితా ఇంద్రారెడ్డి,టి. ప్రకాశ్ గౌడ్ ,యాదయ్య,కొప్పుల మహేశ్ రెడ్డి ,మెతుకు ఆనంద్,ముఠా గోపాల్,కాలేరు వెంకటేశ్, దానం గేందర్,మాగంటి గోపీనాథ్టి. పద్మారావు,లాస్య నందిత,గొంగిడి సునీత,శానంపూడి సైదిరెడ్డి ,డి.ఎస్.రెడ్యానాయక్, శంకర్ నాయక్,చల్లా ధర్మారెడ్డి,ఆరూరి రమేశ్, గంధ్ర వెంకటరమణారెడ్డి. మధ్యాహ్నం బీపారాలు తీసుకున్నారు. భిఆర్ఎస్ అభ్యర్థులకు అందాయి.

మొత్తం 28 మంది అభ్యర్థులు నేటి దాంతో నేటి వరకు మొత్తం 97 మంది

45 రోజులు మా కోసం పని చేయండి

ఐదేళ్లు మేము మీకోసం చేస్తాం

టీ మీడియా, అక్టోబర్ 16, రాజన్న సిరిసిల్ల:

45 రోజులు మా కోసం పని చేయండి, ఐదేళ్లు మేము మీకోసం చేస్తాం అంటూ పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్లా జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతు. తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి చిహ్నం బీఆర్ఎస్ పార్టీ అన్నారు. 2001లో పార్టీ నిర్మాణం జరిగింది.ఆనాడు పార్టీ కార్యాలయానికి ఆచార్య కొండ లక్ష్మన్ బాపూజీ స్థలం ఇచ్చారు అంటూ గుర్తు చేసుకున్నారు.బీఆర్?ఎస్ మ్యానిఫెస్టో చూసి విపక్షాల మైండ్ బ్లాంక్ అయ్యింది అంటూ సెటైర్లు వేశారు. ఖురాన్, భగవద్గీత, బైబిల్ లాగా బీఆర్ఎస్ మేనిఫెస్టోని చూడాలన్నారు. కేసీఆర్ రెండుసార్లు రుణమాఫీ చేశారని..మన ప్రభుత్వంలో నాకు బాగా నచ్చిన పథకం కేసీఆర్ భీమా అంటూ తెలిపారు. మన ప్రభుత్వం మనం ఏం చేశాయో లిస్టు చూపించి అప్పుడు ఓట్లు అడగాలన్నారు. ఓటర్ ను అడిగి, ఒప్పించి, మెప్పించి ఓట్లు అడగాలని సూచించారు. కరీంనగర్ భీముడు కమలాకర్ గెలిచి తీరుతాడు అంటూ ధీమా వ్యక్తంచేశారు. 2001లో పార్టీ నిర్మాణం జరిగితే తాను అమెరికా నుంచి 2004లో అమెరికా నుంచి తిరిగి వచ్చానని..గుర్తు చేసుకున్నారు. అమెరికాలో పనిచేసిన కంపెనీలోనే ఇండియాకు వచ్చి రెండేళ్లు ముంబైలో పనిచేశానని..నా ఉద్యోగం ఎలా ఉండే అంటే ముంబయిలో ఆఫీస్ ఉండే నేను దక్షిణ ఇంఛార్జి కాబట్టి నేను ఎక్కడ ఉన్నా ఆపరేట్ చేయగలిగానని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ శాశ్వతంగా ఉండాలనే అన్ని జిల్లాలో పార్టీల నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. పార్టీ కార్యాలయం అంటే ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్తకు సొంత ఇల్లులాంటిదన్నారు. 60 లక్షల సైన్యం ఉన్న పార్టీ బీఆర్ఎస్ అంటూ చెప్పుకొచ్చారు. గులాబీ జెండా అంటే నే పేదల జెండా అన్నారు. కార్యకర్తల ఇంట్లో శుభకార్యలు చేసుకోవాలనుకుంటే తక్కువ ఖర్చుతోనే వాటికి పార్టీ కార్యాలయాన్ని ఇవ్వాలని సూచించారు.బీఆర్ఎస్ భవనం అంటే అది కార్యకర్తలకు సొంత ఇల్లులెక్కఅంటూచెప్పుకొచ్చారు.గులాబీ కార్యాయలం అనాథలకు నీడనిచ్చేలా ఉండాలన్నారుకులాంతర వివాహాలు చేసుకునే వారికి కూడ బీఆర్ఎస్ పార్టీ వేదికగా ఉండేలా నిర్వహించాలని సూచించారు. ఎప్పుడు సిరిసిల్లకి వచ్చినా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి వచ్చి ఓ చాయ్ తాగి వెళ్లాలని అంత ఆత్మీయంగా పార్టీ కార్యాలయాన్ని భావించాలన్నారు. ప్రతి రోజు నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎదుటి పార్టీవారు మనల్ని దూషిస్తే కౌంటర్ ఇచ్చేలా ప్రెస్ మీట్ పెట్టాలని పిలుపునిచ్చారు.కేసీఆర్.. చర్చకు మీ కొడుకు వస్తాడా? అల్లుడు వస్తాడా..? ఏ విషయంలో మీరు గొప్పోళ్లుకాంగ్రెస్, బీజేపీ బాస్ లు ఢిల్లీలో ఉంటారు కానీ బీఆర్ఎస్ బాసులు గల్లీలు ఉంటారన్నారు.జిల్లా పార్టీ కార్యాలయం 13 మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటి ప్రజలదని అన్నారు. ఎన్నికలు ఐదేళ్ల కోసం వస్తాయి.. కానీ నాయకులతోనే సమస్యలు చెప్పుకునేలా ఉండాలని..బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోను చూసి కాంగ్రెస్, బీజేపీ దుప్పటి కప్పుకుని పడుకున్నాయి అని సెటైర్లు వేశారు.

జాగ్రత్త.. పెద్ద ప్రమాదం పొంచి ఉంది

- కాంగ్రెస్ వస్తే ఖతమే
- మళ్లీ మమ్మల్నే గెలిపించాలి
- సీఎం కేసీఆర్

టీ మీడియా, అక్టోబర్ 16, జనగామ/భువనగిరి:

ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి అద్భుతమైన అభివృద్ధి చేశారని గుర్తు చేశారు సీఎం. మళ్ళీ గెల్చేది శేఖర్ రెడ్డినేనని స్పష్టం చేశారు. ఇక్కడ కాళేశ్వరం ప్రాజెక్టు లో అంతర్భాగంగా నిర్మిస్తున్న బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా త్వరలోనే నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు సీఎం కేసీఆర్.ధరణి ద్వారా రైతుల కష్టాలు పోయాయన్నారు సీఎం. అన్నదాతలు సంతోషంగా వ్యవసాయము చేసుకుంటు న్నారన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణి రద్దు చేస్తాం అంటున్నారు.. ధరణి పోతే మళ్ళీ అన్నదాతలు కొట్లాటలు వస్తాయన్నారు. అవినీతి వస్తది.. ఫైరవీకారుల కాంగ్రెస్ పార్టీని రానివ్వొద్దని పిలుపునిచ్చారు ముఖ్యమంత్రి కేసీఆర్. .కాంగ్రెస్ తో పెద్ద ప్రమాదం పొంచి ఉంది.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు కేసీఆర్. ప్రచారం పేరుతో ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చే నేతలను నమ్మొద్దన్నారు.కాంగ్రెస్ మళ్ళీ అధికారంలోకి వస్తే కరంట్ మాయం అవుతుందన్నారు సీఎం కేసీఆర్. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. 3 గంటలు కరంట్ ఇస్తాం అంటున్న కాంగ్రెస్‌కు షాక్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. భువనగిరిలో త్వరలోనే ఐటీ హబ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు కేసీఆర్.. నా కున్న సర్వే ప్రకారం 50 వేల మెజార్టీతో భువనగిరి లో గెలుస్తున్నామన్నారు కేసీఆర్. పొన్నాల అనే నాయకుడు తెలంగాణ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ లోకి వచ్చారు. బీఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించాలని కోరారు సీఎం. బీఆర్ఎస్ పార్టీకి కులం మతం అనే తారతమ్య భేదాలు లేవు. అందరి బాగు కోసం మేనిఫెస్టో విడుదల చేసామని తెలిపారు ముఖ్యమంత్రి. యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో తెలంగాణ అభివృద్ధి జరుగుతుందన్నారు. యాదాద్రి లో భూముల రేట్లు అమాంతం పెరిగాయి.. అందరికి సన్న బియ్యం అందిస్తామని%్ర%అన్నదాతలకు 24 గంటల కరంట్ వుండాలంటే బీఆర్ఎస్ మాత్రమే గెలవాలన్నారు.

ఐటీ హబ్‌గా విశాఖ

- త్వరలో విశాఖకు మకాం
- ఫార్మా యూనిట్ ప్రారంభం లో సీఎం జగన్

టీ మీడియా, అక్టోబర్ 16,విశాఖపట్నం

పర్యటన సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు.విశాఖపట్నంలోని రుషికొండలో ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ%్ర% త్వరలోనే విశాఖ నుంచి పరిపాలన అందించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఏడాది చివర అంటే డిసెంబరు నెలలోపు ఈ మార్పు ఉంటుందని ప్రకటించారు. అంతేకాకుండా హైదరాబాద్, బెంగళూరు మాదిరిగా వైజాగ్‌లో అపారమైన అవకాశాలున్నాయన్నారు. వైజాగ్ కూడా ఐటీ హబ్‌గా మారుతుందని, ఇప్పటికే విద్యాసంస్థల కేంద్రంగా మారిందన్నారు. ఏటా 15వేల మంది ఇంజనీర్లు తయారవుతున్నారన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద నగరం, అంతర్జాతీయ విమానాశ్రయం, పొడవైన తీర ప్రాంతం విశాఖ సొంతమన్నారు. ఇలాంటి సౌకర్యాలన్నీ ఉన్నందునే ప్రముఖ సంస్థలు అనేకంగా విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయన్నారు.

త్వరలో విశాఖకు మకాం :

విశాఖకు మకాం మార్చడంపై సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇవాళ కీలక ప్రకటన చేశారు. డిసెంబర్ నాటికి విశాఖకు రాబోతున్నట్లు వెల్లడించారు. పరిపాలనా విభాగమంతా ఇక్కడికే వస్తుందని, ఇక్కడి నుంచి పాలన కొనసాగిస్తానని తెలిపారు. విశాఖలో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇవాళ పర్యటించారు. ఐటీ హిల్స్ వద్ద ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అలాగే జీవీఎంసీ బీచ్ క్లీనింగ్ వాహనాలను ప్రారంభించి మాట్లాడారు. విశాఖ నగరానికి ఉజ్జ్వల భవిష్యత్ ఉందన్నారు. వైజాగ్ కలల నగరంగా అభివృద్ధి చెందబోతోందన్నారు. ఇన్ఫోసిస్ రాకతో విశాఖ మరింత వేగంగా వృద్ధి చెందుతుందన్నారు. ఇన్ఫోసిస్‌కు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు.

ఇద్దరు అదనపు ఎస్పైల నియామకం

టీ మీడియా, అక్టోబర్ 16, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లిమున్సిపాలిటీలోని రామకృష్ణాపూర్, మందమర్రి పోలీస్ స్టేషన్ లలో పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి డిఐజి ఉత్తర్వుల మేరకు ఎన్. స్వరూప్ రాజ్, జి.హరిశేఖర్ అనే ఇద్దరు ఎస్ఐ లు అదనపు ఎస్ఐ లు గా సోమవారం బాధ్యతలు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా నూతన ఎస్పైలు సిఐ మహేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలువగా సిఐ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల యొక్క శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా అలాగే రాబోయే ఎన్నికల దృష్ట్యా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేస్తూ వారి ఎస్పై లతో పనిచేస్తూ మన రామగుండం కమిషనరేట్ కు,పోలీసు వ్యవస్థకు మంచి పేరు తేవాలని తెలియజేయటం జరిగింది.

టాస్క్ ఫోర్స్ తనిఖీలు..

- 2. 9కోట్ల నగదు సీజ్

టీ మీడియా, అక్టోబర్ 16,ముషీరాబాద్ :

ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాల తనఖీలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్, గాంధీనగర్ పోలీసులు సంయుక్తంగా వాహనాలు తనిఖీలు చేస్తుండగా రూ. 2 కోట్ల 90 లక్షల నగదును సీజ్ చేశారు. కవాడిగూడ ప్రాగాటూల్స్ చౌరస్తా ఎన్టీపీసీ బిల్డింగ్ వద్ద వాహనాలను తనిఖీలు చేస్తుండగా కారు, ద్విచక్ర వాహన దారుల నుంచి పెద్ద మొత్తంలో నగదు లభించింది.కారలో తరలిస్తున్న రూ. 2 కోట్ల 9 లక్షల డబ్బును గుర్తించారు. కారులో, ద్విచక్ర వాహనంలో కలిసి వెళ్తున్న దినేష్ కుమార్ పటేల్, సచిన్ కుమార్ విష్ణు బాయి పటేల్, సచిన్, జితేందర్ పటేల్, శివరాజ్ సవీన్‌బాయి మోడీ, రాకేశ్ పటేల్, ఠాకోర్ నాగ్జీ చతుర్జీ ఏ నాగ్జీలను ఆ డబ్బుకు సంబంధించిన వివరాలను అడుగగా అందుకు తగిన పత్రాలను చూపించలేదు.దీంతో పోలీసులు రూ. 2 కోట్ల 90 లక్షల నగదును సీజ్ చేయడంతో పాటు ఆరుగురిని అరెస్ట్ చేసి, కారును, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనాల తనిఖీలో టాస్క్ ఫోర్స్ డిప్యూటీ కమిషనర్ (ఓఎస్ డి) పి.రాధాకిషన్ రావు, గాంధీనగర్ ఏసిపి రవికుమార్, గాంధీనగర్ సిఐ రవి, నార్త్ జోన్ కమీషనర్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.సైదులు, బి.అశోక్ రెడ్డి, పి.జ్ఞానదీప్, జి.నవీన్, ఎస్. నాగరాజు రెడ్డి టీమ్ పాల్గొన్నారు.

తెలంగాణ కోసం బీజేపీ కూడా పోరాడింది

- కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

టీ మీడియా, అక్టోబర్ 16, జమ్మికుంట :

గుజరాత్‌లో రెండున్నర దశాబ్దాలకు పైగా బీజేపీ అధికారంలో ఉందని, అందుకే ఆ రాష్ట్రం అభివృద్ధికి రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధిలో దూసుకు పోతోందన్నారు. కానీ పదేళ్లుగా తెలంగాణ ఎందుకు అభివృద్ధి చెందలేదో కేసీఆర్ చెప్పాలని నిలదీశారు. తెలంగాణ అభివృద్ధి కేవలం కొంతమందికి మాత్రమే పరిమితమైందని, ఇదో ప్రయివేటు లిమిటెడ్ కంపెనీలా తయారయిందని ఆరోపించారు.

కేసీఆర్‌కు నచ్చలేదు :ఈటరాజేందర్

తెలంగాణకు అనుకూలంగా 2007లోనే బీజేపీ తీర్మానం చేసిందని, 2014లో తెలంగాణ బిల్లును ఆమోదింపజేసిన ఘనత తమ పార్టీదేనని బీజేపీ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఆ సమయంలో రాజ్ నాథ్ సింగ్ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నారన్నారు. సోమవారం జమ్మికుంటలో నిర్వహించిన బీజేపీ జనగర్జన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధికి చిన్న రాష్ట్రాల ఏర్పాటు సరైనదని తీర్మానం చేసింది జనసంఘ్ అన్నారు. తెలంగాణ ఏర్పాటు చేయాలని రాజ్ నాథ్ సింగ్, సుష్మా స్వరాజ్‌లు కోరినట్లు చెప్పారు.

నాడు కమలాపురం ఓటర్లు ఏ రాజకీయ నేపథ్యం లేని తనను 25వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారని గుర్తు చేసుకున్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానన్నారు. తాను మంత్రినయ్యాక హాస్టల్‌కు సన్నబియ్యం ఇచ్చినట్లు చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఆసుపత్రుల్లో వసతులు పెంచానన్నారు. గత ఉప ఎన్నికల్లో హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో తనను ఓడించేందుకు కేసీఆర్ అనేక కుట్రలు చేశారన్నారు. కానీ ప్రజల గుండెల్లో స్థానం ఉన్న తనలాంటి వ్యక్తిని ఓడించగలరా? అన్నారు. బీఆర్ఎస్ అప్పుడు వందల కోట్లు ఖర్చు పెట్టినా తానే గెలిచానన్నారు. ఇప్పుడు ప్రజలకు ఏ పథకం కావాలన్నా బీఆర్ఎస్‌లోకి రమ్మని చెబుతున్నారని విమర్శించారు.

కరోనా సమయంలో భుజం తట్టాను..

తాను మందు ఇచ్చేస్థాయిలో లేకపోవచ్చు సూదిచ్చేస్థాయిలో లేకపోవచ్చు%్ర% కానీ ధైర్యాన్ని ఇచ్చే స్థాయిలో ఉన్నానని కరోనా సమయంలో చెప్పానని, అన్నట్లుగానే గాంధీ ఆసుపత్రికి వెళ్లి మొట్టమొదటి కరోనా పేషెంట్ భుజం తట్టి ధైర్యం చెప్పానని గుర్తు చేశారు. కరోనా సమయంలో గ్రామాలకు గ్రామాలు ఏ ఊరికి ఆ ఊరివాళ్లు, ఏ ఇంటి వాళ్లు ఆ ఇంటికి కంప వేసుకున్నారని, అలాంటి సమయంలో గాంధీ ఆసుపత్రి, చెస్ట్ ఆసుపత్రికి తిరిగిన వ్యక్తిని తానే అన్నారు.

2015లో మున్సిపల్ కార్మికులు వేతనాలు పెంచమని సమ్మె చేస్తే నాడు కేసీఆర్ 1700 మంది కార్మికులను డిస్మిస్ చేసినట్లు చెప్పారు. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రమా? అని ఆ రోజే తాను కేసీఆర్‌ను అడిగానని, వాళ్లు నోరులేని కార్మికులు అని, వాళ్లను డిస్మిస్ చేయవద్దని అడిగిన వ్యక్తిని తానే అన్నారు.తెలంగాణ ఉద్యంలో ఎక్కడ టెంట్ వేస్తే అక్కడ గొంతు ఎత్తిన బిడ్డ ఈ ఈటల అన్నారు.

ఏ ఉద్యమం ద్వారా తెలంగాణలో చైతన్యం వచ్చిందో ఆ అడ్డా ఇందిరా పార్క్, ఇది ఉద్యమాల గడ్డ అని, అలాంటి ప్రాంతాన్ని కేసీఆర్ నిషేధించారన్నారు. తెలంగాణ ఆకలిని అయినా భరిస్తుంది కానీ, ఆత్మగౌరవాన్ని కోల్పోదని నాడే కేసీఆర్‌కు చెప్పానన్నారు. ఆర్టీసీ కార్మికులకు ధైర్యం ఇచ్చిన వ్యక్తిని తాను అన్నారు. వీఆర్ఏలకు తాను మద్దతివ్వడం కేసీఆర్‌కు నచ్చలేదన్నారు. మంత్రి పదవి కంటే ప్రజల కోసం పని చేసిన వ్యక్తిని అన్నారు. ఇలా ప్రతి దానిని తాను అడ్డుకున్నానని, అందుకే తాను ఏకుమేకవుతున్నానని కేసీఆర్ భావించి తనను బలి చేశాడన్నారు.

లక్షల యాభై వేల నగదు పట్టివేత

టీ మీడియా, అక్టోబర్ 16, జన్నారం:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సోమవారం రోజున మండల లోని మందపెల్లి స్టేజ్ వద్ద ఎస్.ఐ సతీష్ సిబ్బంది తో కలిసి వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో జగిత్యాల కు చెందిన ఆది అంజయ్య అనే వ్యక్తి వద్ద ఎటువంటి సరైన పత్రాలు లేని 1,50,000 నగదు పట్టుకున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఇట్టి రూపాయలను ఫ్లయింగ్ స్క్వాడ్ జన్నారం కి అప్పగించడం జరిగిందని, 50వేలకు మించి నగదు తీసుకెళ్లారదని,ఒకవేళ అంతకుమించి తీసుకవేళ్ళాలంటే వాటికి సంబంధించిన సరి అయిన పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు.

బిగ్ బాస్ మదిలో ఏముంది..?

- బీఫామ్ అందని ఆ 18 మందికి టెన్షన్

టీ మీడియా, అక్టోబర్ 16, హైదరాబాద్:

టికెట్ ఖరారైంది. ఆయనకూడా బీఫామ్ అందుకున్నారు. రెండురోజుల్లోగా అభ్యర్థులందరికీ బీఫామ్స్ వచ్చేస్తాయి.. ఫికర్ మత్ కరో అని కేసీఆర్ మాటిచ్చినా.. ఈ 18 మందిలో పరేషాన్ తప్పడం లేదు. ఇలా బీఫామ్స్ అందనివాళ్లలో మంత్రులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఇలా ఆచితూచి, విడతలవారీగా బీఫామ్స్ అందజేస్తూ.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు కేసీఆర్. బిగ్‌బాస్ మనసులో ఏముందో తెలీక సతమతం కావడం నేతల వంతైంది. అటు.. ఐదు స్థానాల్లో అభ్యర్థుల్ని మారుస్తారన్న ఊహాగానాలు పార్టీ లోపలా బైటా గట్టిగా వినిపిస్తున్నాయి. ఫైనల్‌గా ఈ 18 మందిలో టెన్షన్ పెరిగిపోతోంది. ఎవరికి ఎర్త్.. ఎవరికి బెర్త్.. అనే టెన్షన్ కారు పార్టీలో ఇంకా వీడనే లేదు.

మణిపూర్ భగ్గుమన్నా ఇజ్రాయెల్ వార్‌పైనే మోదీకి ఆసక్తి

- రాహుల్ గాంధీ

టీ మీడియా, అక్టోబర్ 16, న్యూఢిల్లీ :

అక్కడ చూసిన విషయాలను నమ్మలేకపోయానని చెప్పారు. మణిపూర్‌ను బీజేపీ నాశనం చేసిందని, ఇప్పుడది ఓ రాష్ట్రం కాదని, రెండు రాష్ట్రాలని మైతీ, కుకి వర్గాల మధ్య ఘర్షణలను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానించారు. మణిపూర్‌లో అమాయక ప్రజల ప్రాణాలు బలిగొన్నారు. మహిళలను లైంగిక వేధింపులకు గురిచేశారు..చిన్నారులను చిదిమేశారని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినా మణిపూర్‌ను సందర్శించడం ముఖ్యమనే విషయాన్ని ప్రధాని మోదీ గుర్తించలేదని అన్నారు. మేలో మణిపూర్‌లో హింస ప్రజ్వరిల్లినప్పటి నుంచి ఇంతవరకూ ప్రధాని మోదీ ఆ రాష్ట్రాన్ని ఇప్పటివరకూ సందర్శించకపోవడం సిగ్గుచేటని రాహుల్ చెప్పారు.

మానవత్వం చాటుకున్న శ్రీ సీతారామ సేవా సమితి

- ప్రెస్ క్లబ్ బాయ్ కి ఆర్థిక సహాయం

టీ మీడియా, అక్టోబర్ 16, గోదావరిఖని :

సాటి వారికీ సహాయం చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని, మనకు ఉన్నదాంట్లో కొంత కష్టాల్లో ఉన్నవారికి అందించాలని సీతారామ సేవా సమితి సభ్యురాలు గోలివాడ చంద్రకళ కోరారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్ బాయ్ గా పనిచేస్తూ డయాలసిస్ సమస్యతో భాదపడుతున్న దస్తగిరి కి సోమవారం సీతారామ సేవా సమితి సభ్యులు మానవతా దృక్పధంతో 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ... సీతారామ సేవా సమితిలో ఉంటున్న సభ్యులందరూ ప్రతినెల 100 రూపాయలు జమజేస్తూ ఆపదలో ఉన్నవారికి,ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారికి అందిస్తూ సేవా మార్గంలో నడుస్తున్నామని తెలిపారు.మానవతా దృక్పధంతో ఆలోచించే ప్రతిఒక్కరూ దస్తగిరికి తోచిన సహాయం చేసి అండగా నిలువాలని సూచించారు.అలాగే దస్తగిరి మాట్లాడుతూ తన ఆర్థిక స్థితిని చూసి సీతారామ సేవా సమితి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.వారిని ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, నరితలక్ష్మి, వేండగోని స్వప్న,సమ్మెట స్వప్న,పిట్టల చంద్రకళ పాల్గొన్నారు.

మియాపూర్ లో 27 కిలోల బంగారం పట్టివేత

టీ మీడియా, అక్టోబర్ 16, హైదరాబాద్ :

తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసులు ఎక్కడికక్కడ వాహన తనిఖీలు చేపడుతున్నారు. ఎన్నికల్లో అక్రమాలకు తావివ్వకుండా, ఓటర్లను ప్రలోభ పెట్టకుండా ఎలక్షన్ కమిషన్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, నగదు అక్రమ తరలింపును అడ్డుకునేందుకు తనిఖీలు చేపట్టారు. సోమవారం మియాపూర్ లో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ కారులో భారీగా బంగారం బయటపడింది. అక్రమంగా తరలిస్తున్న 27.540 గ్రాముల బంగారం, 15.650 కిలోల వెండిని గుర్తించారు. ఈ ఆభరణాలకు సంబంధించి బిల్లులు చూపకపోవడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. బంగారం, వెండి ఆభరణాలు తీసుకెళ్తున్న ముగ్గురు వ్యక్తులను మియాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఇండియన్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానందను అభినందించిన ఇస్రో చైర్మన్

టీ మీడియా, అక్టోబర్ 16, చెన్నై:

ఇండియన్ చెస్ గ్రాండ్ మాస్టర్ రమేశ్‌బాబు ప్రజ్ఞానందను ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అభినందించారు. సోమవారం ఉదయం చెన్నైలోని ప్రజ్ఞానంద నివాసానికి వెళ్లిన ఇస్రో చైర్మన్.. ఆయనకు రాకెట్ నమూనాను బహూకరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజ్ఞానంద సాధించిన ఘనతకు ప్రతి భారతీయుడిలానే తాను కూడా గర్వపడుతున్నానని చెప్పారు. ప్రస్తుతం అతడు ప్రపంచ నంబర్ 15వ ర్యాంకులో ఉన్నాడని, త్వరలోనే ప్రపంచ నంబర్ 1 అవుతాడన్నారు. చెస్‌కు మాలాలు భారత్‌లోనే ఉన్నాయని, మన దేశంలో ప్రారంభమైన పురాతన ఆట అని చెప్పారు. ఇది మనస్సు, తెలివితేటలు, ప్రణాళిక, వ్యూహంతో కూడిన ఆట అని తెలిపారు. అందుకే భారత్ ప్రాచుర్యం పొందిందని వెల్లడించారు. చంద్రునిపై ప్రజ్ఞాన్ దండటంపట్ల గర్వపడుతున్నామని పేర్కొన్నారు.

అభివృద్ధి చేసేది మేమే వచ్చే ప్రభుత్వం మాదే

- ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

టీ మీడియా, అక్టోబర్ 16, పెద్దపల్లి బ్యూరో :

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మిర్జాంపేట, కిష్టంపేట గ్రామాలలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఇంటింటికి గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు గ్రామ మహిళలు యువకులు డప్పు కళాకారులచే మనోహర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మిర్జంపేట సర్పంచ్ పుప్పాల నాగార్జున రావు, కిష్టంపేట సర్పంచ్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో పల్లెలు పట్టణాలు ఎలాంటి అభివృద్ధి జరగలేదని వారి మాటలు నమ్మి కాంగ్రెస్కు ఓటేస్తే మళ్లీ వెనకబడే పరిస్థితి ఉందని అభివృద్ధిని చూసి ఓటేయాలని గ్రామ గ్రామాన సిసి రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, ప్రభుత్వ పథకాలైన కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, రైతుబంధు, రైతు బీమా, సీఎం రిలీఫ్ ఫండ్. పింఛన్లు, దళిత బంధు ,బీసీ బందు, ఇలా అనేక రకాల పథకాలతో అన్ని కులాలకు న్యాయం జరిగేలా అభివృద్ధి చేశామని కాంగ్రెస్ ను నమ్మి ఓటు వేయొద్దని గత కొన్ని సంవత్సరాల నుండి పేదలకు విజయ రమణారావు చేసింది ఏమీ లేదని కనీసం ఆర్థిక సహాయం కూడా చేయలేని పరిస్థితిలో ఉన్నాడని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కేవలం 6 గంటలు కరెంటు మాత్రమే ఇచ్చేవారని రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని అలాంటి రోజులు మళ్లీ తెలంగాణ ప్రజలకు రావద్దని వచ్చే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను మరోసారి గెలిపించాలి

- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

టీ మీడియా, అక్టోబర్ 16, నల్లగొండ :

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి ప్రజలు ఆశీర్వదించాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. సోమవారం నల్లగొండ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన కేసీఆర్ మరో ఐదేండ్లలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. బీపీఎల్ కుటుంబాలకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ దేశంలో ఎక్కడా లేదని గుర్తు చేశారు. రైతు బీమాకు సమానంగా కేసీఆర్ బీమా అందించడం సంతోషకరమన్నారు. రైతులపై కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు నిదర్శనంగా మరోసారి రైతుబంధు మొత్తాన్ని పెంచారన్నారు. వచ్చే ఐదేళ్లల్లో రైతుబంధు మొత్తాన్ని ఎకరాకు 16వేలు చేయబోతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినా చేయకపోయినా దాన్ని లెక్కచేయకుండా రైతు సంక్షేమమే ధ్యేయంగా పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనన్నారు. మహిళా సంక్షేమం కోసం మహాలక్ష్మి, గ్యాస్ సబ్సిడీ, పెన్షనర్లకు, కుల వ

గాజాలో ఇజ్రాయెల్ బలగాలు సుదీర్ఘకాలం ఉంటే పెద్ద పొరపాటే

- అమెరికా అధ్యక్షుడు జో బైడెన్

టీ మీడియా, అక్టోబర్ 16, అమెరికా :

గాజాలో ఇజ్రాయెల్ బలగాలు సుదీర్ఘకాలం ఉంటే అది పెద్ద పొరపాటుగా మారుతుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అభిప్రాయపడ్డారు. హమాస్-ఇజ్రాయెల్ భీకర పోరు నేపథ్యంలో ... ఇజ్రాయెల్ సైనిక దళాలు గాజాను చుట్టుముట్టాయి. ఈ సందర్భంగా సీబీఎస్ న్యూస్ సంస్థతో మాట్లాడుతూ బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. గాజాను సుదీర్ఘకాలం పాటు ఇజ్రాయెల్ తన ఆధీనంలో ఉంచుకొంటుందని తాను భావించడంలేదన్నారు. అంతకంటే పాలస్తీనీయుల ఆధ్వర్యంలో అక్కడి పాలన నిర్వహించాలని కోరారు. ఒక వేళ సుదీర్ఘకాలం గాజాలోనే ఇజ్రాయెల్ దళాలు ఉంటే అది పెద్ద పొరబాటుగా మారుతుందన్నారు. " ప్రస్తుతం గాజా పరిస్థితి చూడండి.. అక్కడ ఉన్న అతివాద హమాస్ శక్తులు మొత్తం పాలస్తీనా ప్రజలకు ప్రాతినిధ్యం వహించవు " అని చెప్పారు. యుద్ధాల్లో పాటించాల్సిన నిబంధనలను ఇజ్రాయెల్ అమలు చేస్తుందని తాము నమ్ముతున్నట్లు చెప్పారు. అమాయక పౌరులకు నీరు, ఆహారం, ఔషధాలు అందేట్లు చూడాలని బైడెన్ సూచించారు. బైడెన్ ఇజ్రాయెల్‌ను సందర్శిస్తారన్న ప్రచారంపై శ్వేతసౌధం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధి మాట్లాడుతూ ... " మీకు చెప్పేందుకు ఇప్పటివరకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదు " అని తెలిపారు. ఈ దిశగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఆదివారం కూడా జోబైడెన్ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో ఫోన్‌లో మాట్లాడారు. హమాస్ దాడుల తర్వాత ఆయన ఇజ్రాయెల్ ప్రధానితో మాట్లాడటం ఇది ఐదోసారి.

కాంగ్రెస్-లెఫ్ట్ మధ్య మొదటికొచ్చిన పొత్తు తిప్పలు

- చెన్నూరు, కొత్తగూడెం అంటున్న సీపీఐ
- మిర్యాలగూడ సీటు కావల్సిందే : సీపీఎం

టీ మీడియా, అక్టోబర్ 16, హైదరాబాద్:

చెన్నూరు, కొత్తగూడెంతో సీపీఐ సరిపెట్టుకుంటుందా? మిర్యాలగూడ సీటు కావల్సిందే అంటున్న సీపీఎంని కాంగ్రెస్ ఎలా బుజ్జగిస్తుంది..? అటు.. పొత్తు చర్చల్లో కీలకంగా మారిన మునుగోడు పరిస్థితేంటి? ఇలా ప్రశ్నల మీద ప్రశ్నలు. ఇవాళ సీపీఐ కార్యాలయంలో రాష్ట్రకార్యవర్గం సమావేశమైంది. నారాయణ, చాడ వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి సహా కీలక నేతలంతా హాజరయ్యారు. కాంగ్రెస్ కేటాయించిన సీట్ల అంశంపై వాడి వేడి చర్చ జరిగింది. మునుగోడు సీటు కేటాయించాల్సిందేనని పట్టుబట్టారు నల్గొండ జిల్లా నేతలు. నిజానికి%్రా% బెల్లంపల్లి, మునుగోడు, వైరా, కొత్తగూడెం, హుస్నాబాద్%్రా% ఈ ఐదు సీట్లు కావాలంటూ కాంగ్రెస్ పార్టీకి జాబితా సమర్పించుకుంది సీపీఐ. సీపీఐ కోరని చెన్నూరు సీటును కేటాయించింది కాంగ్రెస్. తమకు పెద్దగా పట్టులేని చెన్నూరులో అభ్యర్థి ఎంపికపై సీపీఐలో తర్జనభర్జనలు మొదలయ్యాయి. అటు%్రా% తమకిచ్చే సీట్లలో మునుగోడు కచ్చితంగా ఉండాలని పట్టు పడుతున్నారు సీపీఐ నేతలు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు నల్గొండ జిల్లా ఇన్‌ఛార్జి పల్లా వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివ రావుతో వాగ్వాదం కూడా జరిగింది. -పొత్తులో ఇచ్చిన నియోజకవర్గాల్లో రెబల్స్ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత గురించి ఏఐసీసీ ప్రస్తావించకపోవడాన్ని కూడా ప్రశ్నిస్తున్నారు కామ్రేడ్లు. తనక్కావల్సిన కొత్తగూడెం వచ్చేసింది కనుక కూనంనేని ఖుషీగా ఉన్నారని, పార్టీ గురించి ఆలోచించడం లేదని మిగతా నేతలు గుర్రుగా ఉన్నారు.ఇక సీపీఎం విషయానికొస్తే.. తమకు మిర్యాలగూడ, ఇబ్రహీంపట్నం కావాలని మొదట్నుంచీ డిమాండ్ వినిపిస్తోంది. అంతకుమించి భద్రాచలం మీద గట్టిగా ఆశలు పెట్టుకుంది సీపీఎం. కానీ%్రా% మొదటి జాబితాలోనే భద్రాచలం అభ్యర్థిని ఖరారు చేసి షాకిచ్చింది కాంగ్రెస్ పార్టీ. మునుగోడును వామపక్షాలకు ఇవ్వొద్దంటూ నల్గొండ కాంగ్రెస్ నేతల నుంచి అధిష్ఠానానికి అల్టిమేటమ్ వెళ్లింది. కామ్రేడ్లు కూడా ఢిల్లీలో కేసీ వేణుగోపాల్‌తో రెగ్యులర్‌గా టచ్‌లో ఉంటూ.. తమ డిమాండ్లను ప్రస్తావిస్తూనే ఉన్నారు. సో%్రా% ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో కాంగ్రెస్-లెఫ్ట్ నేతల మధ్య పెద్ద అగాధమే ఏర్పడింది. అసలు%్రా% పొత్తు నిలబడుతుందా లేదా అనేదాకా వెళ్లింది చర్చలు .

బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ పోటీయే కాదు : ఎమ్మెల్సీ కవిత

టీ మీడియా, అక్టోబర్ 16, హైదరాబాద్:

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ అసలు పోటీయే కాదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీజేపీ 119 సీట్లలో డిపాజిట్ కోల్పోవడం ఖాయమని చెప్పారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చూసి ఆ రెండు పార్టీలకు దిమ్మతిరిగి పోయిందన్నారు. తమ మ్యానిఫెస్టో ఈ స్థాయిలో ఉంటుందని విపక్షాలు ఊహించలేదని వెల్లించారు. అన్నివర్గాల ప్రజలను సమానంగా చూడాలన్నదే సీఎం కేసీఆర్ ఉద్దేశమని తెలిపారు. కాగ్రెస్, బీజేపీని ప్రజలెవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం పక్కా అని స్పష్టం చేశారు.తెలంగాణలోని పథకాలు దేశానికే రోల్‌మోడల్ అని చెప్పారు. దేశంలో బీఆర్ఎస్‌ను చూసి బీజేపీ నేర్చుకుంటున్నదని తెలిపారు. తాము అమలుచేస్తున్న పథకాలను ప్రధాని మోదీ సైతం స్ఫూర్తిగా తీసుకుంటున్నారని చెప్పారు.

'గుణసుందరి కథ' సినిమాను ఆదరించండి

టీ మీడియా, అక్టోబర్ 16, గోదావరిఖని :

రామగుండం ప్రాంత యాసలో,తెలంగాణ భాషలో మన గోదావరిఖని బిడ్డ ఓంప్రకాష్ మార్త దర్శకత్వంలో నిర్మించబడిన గుణ సుందరి కథ చిత్రంను మన రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రేక్షకులు ఆదరించాలని రామగుండం మున్సిపల్ కార్పోరేటర్స్ ఫోరం అధ్యక్షులు కన్నూరి సతీష్ కుమార్ అన్నారు. స్థానిక శ్రీనివాస థియేటర్లో సోమవారం బీఆర్ ఎస్ నాయకులతొ, స్థానిక మిత్రులతో కలిసి గుణ సుందరి కథ సిని మాను తిలకించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఓం ప్రకాశ్ ను, ఇందులో నటించిన స్థానిక నటీనటులు కొలిపాక వీరస్వామి, మండ రమేష్, ఉమ, స్వప్నలను, అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పోరేటర్స్ ఫోరం నాయకులు నీల పద్మగణేశ్, కాల్వశ్రీనివాస్, ధాతు శ్రీనివాశ్, సినీయర్ నాయకులు కోట రవిగౌడ్,చల్లా రవీందర్ రెడ్డి, మండలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బైక్ ఆటో ఢీ ఒకరి మృతి

టీ మీడియా, అక్టోబర్ 16, లక్షెట్టిపేట :

లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట జాతీయ రహదారిపై ఆటో బైక్ ఢీకొని గుడిహత్నూర్ మండలానికి మన్నూర్ గ్రామానికి చెందిన చింతల్ వార్ దత్త అనే 36 సంవత్సరాల కూరగాయల వ్యాపారి అక్కడి కడ్డే మృతి చెందాడు.మృతుడు తన స్వగ్రామం నుండి ప్రతీ రోజు కూరగాయలను ఆటోలో మంచిర్యాల మార్కెట్ తీసుకువచ్చి విక్రయిస్తుంటాడు. రోజు మాదిరిగానే ఆటోలో కూరగాయిలు తీసుకుని మంచిర్యాలకు ఆదివారం రాత్రి తీసుకువెల్తుండగా సుమారు రాత్రి 11.30గంటల సమయంలో ఎదురుగా రాంగ్ రూటులో బైక్ నడుపుకుంటు వచ్చి ఢీకొట్టడంతో డ్రైవర్ ప్రక్కన కూర్చున్న దత్త అక్కడిక్కడే మృతి చెందాడు.ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ షెక్ అల్లా బకాస్ కూడా తీవ్ర గాయాలు కావడంతో మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి కారణమైన బైకుతో పాటు ఆటోను పోలీస్ స్టేషన్ కు తరలించి ప్రమాదానికి కారణమైన బైక్ నడుతపున్న బాలకృష్ణ అనే వ్యక్తిపై మృతుని తమ్ముడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్.ఐ తెలిపారు.

ఎలక్షన్ కోడ్ లో డబ్బులు జాగ్రత్త

టీ మీడియా, సెప్టెంబర్ 16, బెల్లంపల్లి :

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల రెండు లక్షల అరవై ఒక్క వెయ్యి రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున సామాన్య ప్రజలు అత్యవసర పరిస్థితిలో డబ్బులతో ప్రయాణం చేసేటప్పుడు ఇబ్బందులు లేకుండా తమ వెంట సరైన పత్రాలు తీసుకువెళ్లాలని సూచనలు చేశారు.

రైలు ప్రమాదం.. ఐదు కోచ్‌లు దగ్ధం

టీ మీడియా, అక్టోబర్ 16, మహారాష్ట్ర :

మహారాష్ట్రలో అహ్మద్ నగర్ నుంచి అష్టికి వెళ్లే సబర్బన్ ట్రైన్ అగ్నిప్రమాదానికి గురైంది. రైలులోని 5 కోచులకు మంటలు అంటుకున్నాయని అధికారులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. మంటలు వ్యాపించడానికి ముందే రైలులోని ప్రయాణికులను సురక్షితంగా బయట పడ్డారు. ఈ ఘటన ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముందుగా గార్డ్ సైడ్ బ్రేక్ వ్యాన్‌లో మంటలు చెలరేగినట్లు తెలిపారు. వెంటనే పక్కనే ఉన్న నాలుగు కోచులకు మంటలు వేగంగా వ్యాపించాయని, మంటలు చుట్టుముట్టే ముందే బయటపడ్డామని తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు ఇతర బోగీలకు అంటుకోకుండా అడ్డుకున్నారు. ప్రస్తుతానికి గాయాలు, ప్రాణనష్టం గురించిన సమాచారం లేదు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.దౌండ్ నుంచి రైల్వే యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్, రెస్క్యూ టీం సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి.

మహిళా రిజర్వేషన్ బిల్లు వెంటనే అమలు చేయాలి

- సుప్రీంకోర్టులో పిటిషన్

టీ మీడియా, అక్టోబర్ 16, న్యూఢిల్లీ :

పార్లమెంటులో ఇటీవల ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. వచ్చే ఏడాదిలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ముందే వీటిని అమలు చేయాలని పిటిషన్‌లో కోరారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా బిల్లును 'నారీ శక్తి వందన్ అధినియమ్' పేరుతో ప్రవేశపెట్టిన బిల్లుకు సెప్టెంబర్ నెలలో పార్లమెంటు ఉభయసభలు ఆమోదం తెలిపాయి. రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఆ బిల్లు చట్టరూపం దాల్చింది. అయినప్పటికీ ఈ చట్టం ప్రస్తుతం అమల్లోకి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. జనగణన, డీలిమిటేషన్ తర్వాత ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు బిల్లుపై చర్చ సందర్భంగా ప్రధాని మోడీ లోక్‌సభకు తెలిపారు. ఇలా ఈ చట్టం అమలు ఆలస్యమవుతుండటంపై కాంగ్రెస్ నేత డాక్టర్ జయ ఠాకూర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. చట్టం అమలుకు ఉన్న అడ్డంకులను చెల్లనివిగా ప్రకటించి తక్షణమే ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ కి మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత రాజీనామా

టీ మీడియా, అక్టోబర్ 16,కంరేశ్వర్ :

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్సీ ప్రస్తుత టీ డబ్ల్యూ సి డి సి చైర్పర్సన్ ఆకుల లలిత బీఆర్ఎస్ పార్టీకి సోమవారం రాజీనామా చేశారు. అలాగే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ ప్రభుత్వానికి టికెట్ ఆశించిన ఆకులను నిరాశే ఎదురయింది. అందుకోసం పార్టీ అధిష్టానానికి లేఖ రాసి ఆకుల లలిత పంపించారు. ఇదే నేపద్యంలో ఏం చేయాలో తెలియక బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని ప్రచారం కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీని సైతం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని కలిసి నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ కోసం కలవడం జరిగిందని తెలిసింది. అందుకోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రెండు పార్టీల నాయకులు గుసగుసలాడుతున్నారు. ఆకుల లలిత రాజకీయ ప్రస్తావన గత 23 సంవత్సరాల ప్రజా జీవితంలో, ఎంపీటీసీగా, జడ్పీటీసీగా, ఎంపీపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, కార్పోరేషన్ చైర్మన్ ఎన్నో ప్రదక్షలు నిర్వర్తించాను. స్థానిక సంస్థల పట్ల ఇంతటి నిర్లక్ష్యం,

కర్నాటకలో ప్రజాధనం లూటీ చేస్తున్న ఏటీఎం సర్కార్

టీ మీడియా, అక్టోబర్ 16, బెంగళూర్ :

అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు బెంగళూర్‌లో ఇటీవల ఓ కాంట్రాక్టర్ నుంచి రూ. 42 కోట్లతో పాటు మరికొందరి వ్యక్తుల వద్ద రూ. 50 కోట్లు పట్టుబడటం కలకలం రేపింది. ఈ డబ్బు కాంగ్రెస్ నేతలకు సంబంధించిందని బీజేపీ రాష్ట్ర శాఖ చీఫ్ నళినీ కుమార్ కటీల్ ఆరోపించగా ఇవి నిరాధార ఆరోపణలని సీఎం సిద్ధరామయ్య తోసిపుచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఏటీఎం ప్రభుత్వాన్ని నడుపుతున్నదని, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు రాష్ట్రం నుంచి నిధులు సమకూరుస్తున్నారని, స్వాధీనం చేసుకున్న డబ్బు కాంగ్రెస్‌దేనని కటీల్ ఆరోపణలు గుప్పించారు. ప్రజల సొమ్మును లూటీ చేసి దండుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ తీరును నిరసిస్తూ రెండు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, తాలూకా కేంద్రాల్లో బీజేపీ భారీ ప్రదర్శనలు చేపడుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఏటీఎం సర్కార్ నడుస్తోందని తాము చెప్పినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆధారాలు కోరిందని, సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తమకు ఆధారాలు అందించారని అన్నారు. కొద్దిరోజుల కిందట కాంట్రాక్టర్లకు ప్రభుత్వం రూ.600 కోట్లు విడుదల చేయగా ఓ కాంట్రాక్టర్ ఇంటి నుంచి రూ. 45 కోట్లు సీజ్ చేశారని కటీల్ పేర్కొన్నారు. పట్టుబడిన డబ్బు కాంగ్రెస్ నేతలదేనని వెల్లడవుతోందని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ సీఎం, డిప్యూటీ సీఎంలు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో నిధుల కోసం కర్నాటక ప్రభుత్వం ఏటీఎం ప్రభుత్వంలా మారి ప్రజల సొమ్మును లూటీ చేస్తోందని దుయ్యబట్టారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయా సమ్మేళనం

టీ మీడియా, అక్టోబర్ 16, లక్షెట్టిపేట :

లక్షెట్టిపేట పట్టణంలోని సి.ఎస్.ఐ రైడల్ హై స్కూల్ లక్షెట్టిపేట 2001 -2002 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా ప్రెస్బిటర్ ఇంచార్జీ రెవ.ఎస్. డెవిడ్ పాల్ హాజరయ్యారు.రిటైర్డ్ టీచర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. మన జీవితంలో విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైనది అని ఈ స్కూల్ లో చదువుకున్న చాల మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో ఉన్నారు అని చెప్పారు.ఈ బ్యాచ్ కు చెందిన చాల మంది ప్రభుత్వ ఉద్యోగలను,వివిధ రంగాల్లో మంచి స్థాయిలో ఉండడం గర్వించదగ్గ విషయం అని పేర్కొన్నారు.ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులని శాలువలతతో,ఘనంగా సన్మానించారు.అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు హాజరు అయినందున ధన్యవాదాలు తెలిపారు.తాము చదువుకున్న రోజుల ను గుర్తు చేసుకున్నారు.ఆ రోజుల్లో చక్కగా చదివి నందుకు ఈరోజు ఉన్నత స్థాయిలో ఉన్నామని తెలిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత మిత్రులందరూ కలిసి నందుకు పరస్పర శుభాకాంక్షలు తెలుపుతూ,వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,రిటైర్డ్ టీచర్స్ ధన లక్ష్మి, సుబ్బాయమ్మ, సంజీవ్ రెడ్డి,శకుంతల,సఫలా. ఆశ్విన్.సి.ఎస్.ఐ.ప్రిన్సిపాల్ సుమతి,వార్డెన్ థామస్,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి సమక్షంలో..

కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ చైర్మన్ దంపతులు

టీ మీడియా, అక్టోబర్ 16, నిజామాబాద్ :

జిల్లా బోధన్ నియోజకవర్గంలోని బోధన్ మున్సిపల్ చైర్మన్ పద్మ శరత్ రెడ్డి దంపతులతో పాటు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు సుమారు 2వేల మంది తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలో సుదర్శన చక్రం తిప్పుతున్నారు. జిల్లాలోని తన స్థానంతో పాటు మరో నాలుగు స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి తీరాలన్న దృఢ సంకల్పంతో వ్యూహరచన చేస్తున్నారు.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లాలోని మూడు స్థానాలకు పార్టీ అభ్యర్థులను ఖరారు చేసింది. ఇప్పటివరకు ప్రకటించిన అభ్యర్థుల విషయంలోనూ సుదర్శన్ రెడ్డి ముఖ్య పాత్ర పోషించారు. సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉన్న మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజామాబాద్ రూరల్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మండవ వెంకటేశ్వరరావును బరిలో దించనున్నట్లు పెద్ద యెత్తున ప్రచారం జరుగుతోంది. బాన్సువాడ నియోజకవర్గంలో 16 మంది అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధిష్టానం నేటికి అభ్యర్థిని ప్రకటించలేకపోయింది.బాన్సువాడ నియోజకవర్గం నుండి ఏనుగు రవీందర్ రెడ్డిని బరిలో దింపాలన్న ఆలోచనలో కాంగ్రెస్ ప్రతిష్టానం వ్యూహ ప్రతి వ్యూహాలను పన్నుతుంది. నిజామాబాద్ జిల్లాలో సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కు కావడం మచ్చలేని నాయకుడిగా నీతి నిజాయితీతో మాజీ మంత్రిగా మంచి పేరు ప్రతిష్టలున్న వ్యక్తి కావడంతో ఆయన మాటను ఎవరు కాదనలేకపోతున్నారు.

కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల పంపిణి



టీ మీడియా, అక్టోబర్ 16, ముబిగొండ :

ఇంటింటికి కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల పంపిణి కార్యక్రమం సోమవారం వెంకటాపురం గ్రామంలో సీయల్బి లీడర్ మధిర ఎమ్మెల్యే శ్రీ మల్లు భట్టి విక్రమార్క అదేశం మేరకు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులను ప్రతి ఇంటికి పంపిణి చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాలు వివరించి మల్లు భట్టి విక్రమార్కని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి దొబ్బల సౌజన్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, మాజీ జడ్పీటీసీ పసుపులేటి దేవేందర్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి గుడిపూడి ఝాన్సీ, మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య, బూత్ no.11 అధ్యక్షులు కందుల శంకరయ్య, బూత్ 12అధ్యక్షులు గంట వెంకట్రావు, బెజవాడ వంశీ, కందుల రంగారావు, SC సెల్ అధ్యక్షులు గంట కృష్ణ, సేవాదళ్ అధ్యక్షులు చిర్ర శ్రీను, తోటమళ్ళ ఉదయ్, కరిష గోపయ్య, బంక వెంకటేశ్వర్లు, బంక లక్ష్మయ్య, చుంచు వీరబాబు, పల్లె సురేష్, కటారి నాగరాజు, వేర్పుల వెంకయ్య, జంగం రాజశేఖర్, బంక నాగరాజు, శ్రీకాంత్, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన పొన్నాల లక్ష్మయ్య

- పార్టీ కండువా కప్పిన సీఎం కేసీఆర్

టీ మీడియా, అక్టోబర్ 16, జనగామ :

సీనియర్ నేత, మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య బీఆర్ఎస్ లో చేరారు. తెలంగాణ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో పొన్నాల లక్ష్మయ్య కారెక్కారు. జనగామ బీఆర్ఎస్ బహిరంగ సభలో కండువా కప్పి పొన్నాలను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు కేసీఆర్. జనగామ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, 18వ వార్డు కౌన్సిలర్ గాడిపెల్లి ప్రేమలత రెడ్డి, 30వ వార్డు కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్ కూడా బీఆర్ఎస్ లో చేరారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ ఇచ్చారు పొన్నాల లక్ష్మయ్య. కాంగ్రెస్ కు ఆయన రాజీనామాచేశారు. అభ్యర్థుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని పొన్నాల ఆరోపించారు. పార్టీ అంశాలు చర్చించేందుకు కూడా తనకు అవకాశం ఇవ్వడం లేదని వాపోయారు. కొందరు నాయకుల వైఖరితో పార్టీ పరువు పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీలో బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. ఈ పదేళ్లలో తనకు ఒక్క పదవి కూడా ఇవ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి ఎక్కడైనా కనిపిస్తే నమస్తే పెట్టినా స్పందించరని, సొంత పార్టీలోనే పరాయి వ్యక్తులమయ్యామని పొన్నాల వాపోయారు. జనగామ టికెట్ పై పొన్నాల ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ, టికెట్ దక్కదని తెలిసి తీవ్రంగా నిరాశ చెందారు. కాంగ్రెస్ పార్టీలో ఎన్నో అవమానాలు, అవహేళనలు ఎదుర్కొన్నానని.. ఇక భరించలేక రాజీనామా చేశానని పొన్నాల చెప్పారు.45 ఏళ్ల రాజకీయ జీవితం నాది. పేద కుటుంబం నుంచి ఈ స్థాయికి చేరుకున్నా. కానీ పార్టీలో అవమానాలు భరించలేకే రాజీనామా చేయాల్సి వచ్చింది అని పొన్నాల వాపోయారు.

పోలింగ్ బూత్ కేంద్రాలని పరిశీలించిన ఏసిపి

టీ మీడియా, అక్టోబర్ 16, లక్షెట్టిపేట :

లక్షెట్టిపేట మండలంలో ఈ రోజు మంచిర్యాల ఏసిపి తిరుపతి రెడ్డి,లక్షెట్టిపేట సిఐ కృష్ణ,ఎస్సై లక్ష్మణ్ సిబ్బందితో కలిసి మండలంలోని ఇటిక్యాల, తిమ్మాపూర్, జెండా వెంకటాపూర్, వెంకట్రావుపేట్ గ్రామాల్లోని ఎలక్షన్ పోలింగ్ బూత్ కేంద్రాలని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్నటువంటి సౌకర్యాల గురించి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ మండల ప్రజలు అందరూ ఎన్నికలు సజావుగా జరుపుకోవాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలు ఉన్నందు వలన ఎవరికి సంబంధించిన పార్టీ నాయకులు,కార్యకర్తలు వారి పార్టీ గురించి ఏలాంటి విభేదాలు తలెత్తకుండా ప్రచారం చేసుకోవాలని ఏలాంటి అల్లర్లు జరిగిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే ఖటిన చర్యలు తప్పవన్నారు.ప్రతీ ఒక్కరూ ఎన్నికల నిభందనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

టీ మీడియా, అక్టోబర్ 16, గోదావరిఖని :

అక్టోబర్ 29,30 తేదీలలో హైదరాబాద్ జిల్లాలో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయాలని ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య పిలుపునిచ్చారు. భాస్కర్ రావు భవన్ లో సోమవారం ఏఐవైఎఫ్ రాష్ట్ర 2వ మహాసభల గోడ పత్రికను విడుదల చేశరు.ఉద్యమాలకు కొలువైన హైదరాబాద్ లో రాష్ట్ర మహాసభలకు వేదిక కానున్నాయని,ఈ మహాసభలను యువత, మేధావులు, సమాజ నిర్మాణ చోదకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపుని